తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల

ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్

మహబూబాబాద్

గురువారం

24 ఏప్రిల్ 2025

పేజీలు : 08

# ఉగ్రదాడిని ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ





మహబూబాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 23 (జనంసాక్షి) : జమ్ము కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో ఉగ్రవాదులు పర్యాటకులపై జరిగిన కాల్పుల ఘటనలో 26 మందికి పైగా దుర్మరణం చెందిన ఉగ్రవాదుల దాడిని కండిస్తూ అమరుల ఆత్మ శాంతి కొరకు గూడూరు మండల కేంద్రంలో బుధువారం సాయంత్రం హిందూ సంఘాల ఆధ్వర్యంలో క్రొవాత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ సంఘాల బాద్యులు పింగిలి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడితో ఒక్కసారిగా భయాందోళనలు నెలకొన్నాయనీ పహల్గాంలోని బైసరన్ వ్యాలీ ఎగువ ప్రాంతంలోని ఒక పర్యాటక రిసార్టు వద్ద ఈ దాడి జరిగిందనీ ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారని సైనిక తరహా దుస్తుల్లో వచ్చిన దుండగులు పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని పక్కా ప్రణాళికతోనే దాడికి పాల్పడ్డారనివారు ఆవేదన వ్యక్తం చేశారు. దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమరుల ఆత్మ శాంతిచాలని కోరుతూ దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులు ఉరితీయాలని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు రమణనరేష్ శాస్త్రి వాల్యఆనంద కన్నేగురుస్వామి బిజెపి మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాజీ ఎంపిటిసి బాధావత్ సోము నాయక్ మేరెడ్డి సురేందర్ రాంబాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి

- పొరపాట్ల సవరణకు అవకాశం
- అవగాహన సదస్సులో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

7 లో...

## ఉన్నత చదువులు చదివి జిల్లాకు మంచిపేరు తేవాలి

- చదువుతోపాటు సేవాభావం కలిగి ఉండాలి
- ఇంటర్ విద్యార్థిని విద్యార్థులకు సన్మానం
- రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క

4 లో...



## ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి

- పోషణ పక్షం ముగింపు కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య
- వేడుకలో నృత్యాలతో అలరించిన ప్రీ స్కూల్ చిన్నారులు
- చిన్నారులకు బారసాల, అక్షరాభ్యాసం, గ్రాడ్యువేషన్ డే కార్యక్రమాలు

9 లో...

## డబ్బులు తీసుకున్నాడు.. రిజిస్ట్రేషన్ చేయడం లేదు

2 లో...

- రిజిస్ట్రేషన్ చేయించి న్యాయం చేయాలని ఓ రైతు ఆవేదన



# డబ్బులు తీసుకున్నాడు రిజిస్ట్రేషన్ చేయడం లేదు

◆ రిజిస్ట్రేషన్ చేయించి న్యాయం చేయాలని ఓ రైతు ఆవేదన



**స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** చిల్పూర్ మండలంలోని శ్రీపతి పల్లి గ్రామంలో తాను వ్యవసాయ భూమి కొన్నానని, భూమి కొని నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా, భూమి అమ్మిన వ్యక్తి డబ్బులు తీసుకున్నాడు గాని రిజిస్ట్రేషన్ చేయడం లేదని, సంబంధిత అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ భూమికి రిజిస్ట్రేషన్ చేయించి ఆదుకోవాలని రైతు గూడెల్లి మధుసూదన్ రెడ్డి అనే రైతు ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం చిల్పూర్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తరిగొప్పుల మండల కేంద్రానికి చెందిన రైతు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీపతి పెల్లి గ్రామ శివారులో గల సర్వే నెంబర్ 61, 66, 67, 68, 69 నెంబర్లలో గల 11 ఎక రాల 20 గుంటల భూమిని ఎకరా ఒక్కంటికి 17 లక్షల 65 వేల చొప్పున 2 కోట్ల10 లక్షల 5 వేలకు శ్రీపతిపెల్లి గ్రామానికి చెందిన కేశిరెడ్డి మనోజ్ రెడ్డి వద్ద 2021 ఏప్రిల్ 10న అగ్రిమెంట్ చేసుకుని 50 లక్షల రూపాయలు చెల్లించడం జరిగిందన్నారు. 2022 ఏప్రిల్ 14న కోటి 68 లక్షల 95 వేలు నగదు తీసుకొని 6 ఎకరాల 20 గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేశారని అన్నారు. అదే రోజు మొత్తంభూమిని మోకా కబ్జా స్వాధీన పరిచినాడని, నాటి నుండి నేటి వరకు తాము కబ్జామీద ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్ ద్వారా రికార్డ్ బదిలీ చేయలేదన్నారు. తద్వారా మాకు ప్రభుత్వంనుండి వచ్చే పథకాలుగాని, ఋణాలుగాని వర్తించడం లేదన్నారు. 2022 ఏప్రిల్ 26 న 25 లక్షలు, జూన్ 1న 25 లక్షలు నగదుగా తీసుకొని మిగతా 5 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేస్తానని నమ్మబలికించి నేటి వరకు రిజిస్ట్రేషన్ చేయ దం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు అతని దగ్గరికి వెళ్లిన కాలయాపనచేస్తూ భూమి రిజిస్ట్రేషన్ చేయడం లేదని అన్నారు. భూమి రిజిస్ట్రేషన్ చేయమన్నా వస్తా లేదని, పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడు కుందామన్న రావడం లేదని అన్నారు. పెద్దలు చెప్పిన విధంగా తను వినడానికి సిద్ధమన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు అట్టి వ్యక్తిపై చర్యలు తీసుకొని 3 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేయించి న్యాయం చేయాలని బాధిత రైతు కోరుతు న్నారు. ఈ సమావేశంలో రైతు గూడెల్లి మధుసూదన్ రెడ్డి తో పాటు శ్రీపతి పల్లి గ్రామానికి చెందిన రైతు ఉడుత వేణు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ సన్మాన కార్యక్రమ విజయవంతం చేయాలి

◆ ఎమ్మార్పీఎస్ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యుడు బొడ్డు దయాకర్



**స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** నియోజకవర్గకేంద్రంగా నిర్వహించే పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ సన్మాన కార్యక్రమ విజయవంతం కోసం శ్రమించ చాలని,జాతిని ఏకతాటి మీదికి తీసుకువచ్చి ఉద్యమ కేంద్రాలుగా మలచాలని, ప్రతిగ్రామాన్ని, ప్రతి హృదయాన్ని తట్టి లేపేలా పని విభజన చేసుకొని ఉద్యమించాలని మార్పీఎస్ జాతీయపోలిట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ కోరారు. డివిజన్ కేంద్రంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ విభాగాల నియోజకవర్గ సమావేశాన్ని మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సమా వేశానికి ఎంఎస్పీ జిల్లా అధికారప్రతినిధి సందెన రవీం దర్ మాదిగ అధ్యక్షత వహించగా, జాతీయ పోలిట్ బ్యూరోసభ్యుడు బొడ్డు దయాకర్ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మూడు దశాబ్దాల అలుపె రగని సామాజిక ఉద్యమ నిర్మాతగా వర్గీకరణ విజయ ఫలాలు జాతికి అందించి చిరస్మరణీయుడిగా నిలిచిన పీడిత వర్గాల ఆత్మగౌరవ, హక్కుల ఉద్యమ ప్రతీక మందకృష్ణ మాదిగకి దేశ అత్యున్నత పౌర పురస్కార మైన పద్మశ్రీ అవార్డు రావడం, అలాగే మూడు దశాబ్దాల ఉద్యమ చిరకాల ఆకాంక్ష అయిన వర్గీకరణ నెరవేర దంతో ఘనంగా సత్కరించుకొని చైతన్య స్ఫూర్తిని సభతో పొందాలని అన్నారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న వివిధ మండలాల జిల్లా, రాష్ట్ర,స్థాయి నాయకులంద రూ వ్యక్తిగతంగా పని విభజన చేసుకొని మండలాల వారీగా ఇన్చార్జులుగా ప్రకటించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు పైస రాజశేఖర్ మాదిగ, గంగారపు శ్రీనివాస్ మాదిగ, జేరిపోతుల సుధాకర్ మాదిగ, బోట్ల మహేష్ మాదిగ,నలిమెల నాగరాజు మాదిగ, రడపాక ఆధాం మాదిగ,గోవిందు ఇస్సాకు,బొడ్డు శాంతి సాగర్, గాదె శ్రీధర్, ఎమ్మార్పీఎస్ స్టేషన్ ఘన్పూర్ మండల అధ్యక్షులు గుర్రం నవీన్ మాదిగ,దర్నాల రవి, మంద శ్రీనివాస్,మచ్చ అబ్బయ్య,సురేందర్,గాదెపాక మహేం దర్,నల్ల ఉపేందర్,అన్వేష్,చిలుక రాజు,మేడ స్వామి, గాదె రామ చందర్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎంకేఎంకేఎస్ మండల అధ్యక్షుడిగా గోనెల వెంకన్న





**స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం (టీఎంకేఎంకేఎస్)స్టేషన్ ఘన్పూర్ మండల అధ్యక్షుడిగా గోనెల వెంకన్న,ప్రధాన కార్యదర్శిగా లింగనబోయిన రాజును ఏకగ్రీవ ఎన్నుకున్నారు. డివిజన్ కేంద్రంలో ఏర్పాటుచేసిన మండలసదస్సులో మండలంలో ఉన్న అన్ని గ్రామాల మత్స్యకారులతో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.మండల అధ్యక్షుడిగా గోనెల వెంకన్న ముదిరాజ్ (స్టేషన్ ఘనపూర్), ప్రధాన కార్యదర్శిగా లింగనబోయిన రాజు (ఇప్పగూడెం), ఉపాధ్యక్షులుగా చెన్నూరు వెంకటేశ్వర్లు(శివునిపల్లి), కోలపెద్దసోమయ్య (నమిలిగొండ),పర్ష బాలకృష్ణ(కోమటిగూడెం), భాషబో యిన సంపత్ (పాముసూర్),సహాయ కార్య దర్శులుగా ఎలబోయిన ఉప్పలయ్య (సముద్రాల), మల్లెబోయిన వెంకటయ్య (మీదికొండ), కట్ట శ్రీకాంత్(విశ్వనా ధపురం), కోశాధికారిగా మారబోయిన రమేష్(కొత్తపల్లి),మండల మహిళాకన్వీనర్ గా పిట్టల స్వరూప (శివునిపల్లి),కమి టీ సభ్యులుగా గోనెల చందు (ఘన్ పూర్), మునిగెల కుమారస్వామి, గోనెల నరసమ్మ, నీల రమ్య, పిట్టల శ్రీనివాస్,పిట్టల భద్రమ్మ,కొండ వేణు,గొరంట్ల యాదగిరి బోయిన ఈశ్వర్,లింగనబోయిన కవిత, చిక్కుడు కోమల, గొడుగు సతీష్,పెండెల రమేష్, కట్ట రమేష్, కట్ల యాదగిరి, పెద్దరబోయిన వెంకటేష్, శాతర బోయిన శ్రీనివాస్, మారబోయిన రాజు,4 కో ఆప్షన్ తో 29 మందితో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

## ఆడపడుచు పెళ్లికి అండగా : వాస్విక్ ఫౌండేషన్



**బచ్చన్నపేట, ఏప్రిల్ 23 (జనంసాక్షి):** రాష్ట్రంలో ఎక్కడైనా పేదవారికి సహాయం చేయడంలో తమకు తోచినంత సహాయం చేయడంలో వాస్విక్ ఫౌండేషన్ ముందుంటుంది. అందులో భాగంగా జనగాం జిల్లా పెద్ద పహాడ్ గ్రామానికి చెందిన కొలనుపక రేణుక కీర్తిశేషులు రాములుల కూతురు సృజన వివాహానికి వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిండిగొండ నరేష్ కుమార్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డిలు సృజన పెళ్లికి పుస్తె మట్టలు వితరణ చేశారు. పెళ్లికూతురు కుటుంబ సభ్యులు వారి బంధువులు మాట్లాడుతూ వాస్విక్ ఫౌండేషన్ చేసిన ఈ సహాయం ఒక్క తాళిబొట్టు కాదు అని ఆడపిల్ల భవిష్యత్తుకు మరచిపోలేదు జ్ఞాపకం అన్నారు.

# గ్రామ సభలు ప్రారంభం



**సారంగాపూర్ ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** సారంగాపూర్ మండలంలో 2024-25 సంలో జరిగిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల పై సామాజిక తనిఖీ గ్రామ సభలు 23 నుండి 28 వరకి జరుగుతాయని ఎంపీడీఓ ఆదేశానుసారం ఇట్టి గ్రామ సభలు నిర్వహించిన అనంతరం మండలములో ప్రజా వేదిక తేదీ ఏప్రిల్ 29 మంగళవారం రోజున ప్రజావేదిక నిర్వహించబడునని ఎంపిఓ తెలిపారు. ఇట్టి గ్రామ సభలలో అధికారులు, ప్రజలు సకాలంలో హా జరు కావాలని సూచించారు.

## మత్స్య కార్మిక సంఘం మండల కోశాధికారిగా మారబోయిన రమేష్



**స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం (టీఎంకే ఎంకేఎస్)స్టేషన్ ఘన్పూర్ మండల కోశా ధికారి గా మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన మారబోయిన రమేష్ ముదిరాజును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల కోశాధికారి మారబోయిన రమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. తనకి అవకాశం కల్పించిన జిల్లా మండల నాయకుల కు కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పోరెడ్డి మల్లారెడ్డి



**లింగాల గణపురం, ఏప్రిల్ (జనంసాక్షి):** జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలం నవాబ్ పేట గ్రామానికి చెందిన బొల్ల ఎల్లేష్ ముదిరాజ్ కుమారుడు కళ్యాణ్ రోడ్ ప్రమాదంలో మృతిచెందడం జరిగింది. విషయం తెలుసుకున్న జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు, లింగాలగణపురం కాంటెస్టెడ్ జడ్పిటిసి పోరెడ్డి మల్లారెడ్డి గ్రామానికిచేరు కొని కళ్యాణ్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించా రు. అనంతరం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజే శారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖఅధ్యక్షుడు రాంపే రాజు,మైదాం సత్య నారాయణ, మైదాం గోపి,చింతల సమ్మయ్య, కనకరాజు, పిట్టల సాయి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాల కోసం వెళ్ళి తిరిగిరాని లోకాలకు..



ఆదిలాబాద్ ప్రతినిధి 23, (జనంసాక్షి): ఛాయ్ చేసుకునేందుకు ఇంటికి పాలు తీసుక వద్దామని కుటుంబ సభ్యులతో చెప్పి బయటకు వెళ్ళి రోడ్డు ప్రమాదంలో తిరి రాని లోకాలకు వెళ్లిపోయిన సంఘటన బుధవారం జిల్లా కేంద్రంలో ఉదయం పూట చోటు చేసుకుంది. పట్టణంలో విద్యానగర్ కాలనీలో నివాసం ఉంటున్నడి నారాయణ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేసి ఇటీవలే రిటైర్డ్ మెంట్ అయ్యారు. బుధవారం ఎప్పటి మాదిరిగానే మార్నింగ్ వాక్‌కు వెళ్లి వచ్చి ఇంట్లో ఛాయ్ చేసుకునేందుకు పాలు తీసుక వస్తానని చెప్పి తిరిగి తన స్కూటీపై బయలుదేరాడు. ఈ క్రమంలో కలెక్టర్ చౌక్‌లో ఉదయం టిప్పర్ వాహనం స్కూటీని ఢీ కొనడంతో ప్రమాదం చోటు చేసుకుంది. వెంటనే స్థానికులు అతన్ని రిమ్స్‌కు తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.రిటైర్డ్ ఉపాధ్యాయుడు నారాయణ కాలనీలో అందరిని ఎప్పు డు నవ్వుతూ పలకరించే వారని ఆయన మరణ వార్త తీరని లోటని,కాలనీ వాసులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని కాలనీకి చెందిన తాజా మాజీ కౌన్సిలర్ కలాల శ్రీనివాస్ ఆయన మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

## నేతాజీ పబ్లిక్ స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే




**సారంగాపూర్ ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** సారంగాపూర్ మండలం కొట్ల బి గ్రామంలో నేతాజీ పబ్లిక్ స్కూల్ ప్రైవేట్ పాఠశాలలో బుధవారం గ్రాడ్యుయేషన్ డే సంబరాలు జరుపుకున్నారు. నర్సరీ నుండి 5 తరగతి వరకి 2025 విద్యా సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులకు ప్రోగ్రెస్ సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేగుంట గంగాధర్ మాట్లాడుతూ పిల్లలకు విద్యతో పాటు ఆటలు శారీరక క్రీడల్లో రాణించాలని విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలకు పంపే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. విద్య కన్నా మించిన ఆస్తి ఏది లేదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆడేపు కిష్టయ్య, వైస్ ప్రిన్సిపాల్ చవాన్ ప్రకాష్, ఉపాధ్యాయులు మంగమ్మ, కృపారాణి, సుమలత, సుమప్రియ, పూజ, సోని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉన్నత చదువులు చదివి జిల్లాకు మంచి పేరు తేవాలి

- చదువుతో పాటు సేవాభావం కలిగి ఉండాలి
- ఇంటర్ విద్యార్థినీ విద్యార్థులకు సన్మానం
- రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**ములుగు బ్యూరో,ఏప్రిల్23(జనంసాక్షి):** ఉన్నత చదువులు చదవడం గొప్పకాదని, ఉన్నత చదువులు చదివిన వారు సేవాభావం కలిగి ఉండి సేవ చేసినప్పటికీ వారి ప్రతిభకు గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలను ప్రకటించిన సందర్భంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపిన విద్యార్థినీ,విద్యార్థులకు సన్మాన కార్యక్రమాన్ని బుదవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులు మొదటి స్థానంలో నిలవడం ఆశించదగ్గ విషయమని, ఎంత నేర్చుకున్నాం అనేది ముఖ్యం కాదని నేర్చుకునే విషయాలు అనేకంగా ఉంటాయని అన్నారు. ఎవరైనా సముద్రాన్ని దాటగలరు కానీ జ్ఞానం ఎంత నేర్చుకున్న సరిపోదని అన్నారు. పోటీ పరీక్షల్లో నెగ్గడానికి జ్ఞానం పెంపొందించుకోవాలని, ఉన్నత చదువులు చదివిన వారు సేవ భావం లేనప్పుడు వారి చదువుకు గుర్తింపు ఉండదని అభిప్రాయపడ్డారు. ఉన్నత చదువులు చదివిన వారు మారుమూల గ్రామాలలోని ప్రజలకు సేవలు అందించడా నికి ముందుకు రావాలని, తాను సైతం భీకరమైన కరోనా సమయంలో ఏజెన్సీ గ్రామాలలో పలు కార్యక్రమాలు నిర్వహి ంచడంతోనే తనకు గుర్తింపు లభించిందని వివరించారు. పిల్లలను పెద్దలను గౌరవించడం నేర్చుకోవడంతో పాటు సమాజ సేవ బాధ్యతలను నేర్చుకోవాలని, హాయ్ అనే పలకరింపు పదం మన సంస్కారం కాదని, నమస్కారం అని తెలిపారు.ములుగు జిల్లా విద్యార్థులలో పాటు తాను బాధ్యతలు వహిస్తున్న అసిఫాబాద్ జిల్లా విద్యార్థులు రెండవ స్థానంలో ఉండడం తనకు గర్వకారణంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి రాష్ట్రంలో దేశంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని, ములుగు జిల్లా విద్యార్థిని విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలపడానికి కలెక్టర్,విద్యాశాఖ అధికారులు చొరవ చూపడం అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేయడంతో పాటు సన్మాన కార్యక్రమాన్ని, పలు స్వచ్ఛంద సంస్థల ద్వారా అవార్డులు ఇప్పిస్తామని అన్నారు. ప్రతి ఒక్కరు



క్రమ శిక్షణతో ఎదుగుతూ సమాజ స్థితిగతులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ అధికారి చంద్రకళ, లెక్చరర్లు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు



**నల్లబెల్లి, ఏప్రిల్ 23 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని నారక్కపేట స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం కృష్ణమూర్తి అన్నారు. మండలంలోని నారక్కపేట ప్రాథమిక పాఠశాలలో బుధవారం పాఠశాల బ్రోచర్‌ను విడుదల చేసి బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని అందుకు చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయాలని కోరారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల నుండి ఎంతోమంది విద్యార్థులు గురుకుల, నవోదయ పాఠశాలలకు ఎంపికవుతున్నారని వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల మోజులో పడి ఆర్థిక స్తోమతకు మించి అప్పులు చేసి మరీ విద్యార్థులను ప్రైవేటు పాఠశాలలకు పంపుతున్నారని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనూ మెరుగైన విద్య అందుతుందన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ర్యాలీగా గ్రామంలో తిరిగారు. ప్రభుత్వ పాఠశాల గురించి వివరిస్తూ పాఠశాలలో విద్యార్థులను చేర్పించే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుండెబోయిన సదానందం గౌడ్, ఉపాధ్యాయులు సౌందర్య, కుమార్, వేణుగోపాల్, శ్రీలత, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, ఏప్రిల్ 23, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా పలెటూరి బస్టాండ్ వద్ద బుధవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో దండే కృష్ణ ప్రథమ వర్థంతి సందర్భంగా అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని, దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా 2012 ఏప్రిల్ 13 న ప్రారంబించామన్నారు. దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, నేడు 332 వ సారి దండే కృష్ణ ప్రథమ వర్ధంతి సందర్బంగా ఆయన కుటుంబ సభ్యుల సహకారంతో యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించమన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా సుమారు 180 మందికి అన్నదానం చేశామన్నారు. ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కోసం మరింత మంది దాతలు ముందుకు రావాలని, సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి గౌరవ సలహాదారుడు నిచ్చకోల రాజన్న, కార్యవర్గ సభ్యులు సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 28 నుంచి కేయూ డిగ్రీ పరీక్షలు




**బెల్లంపల్లి, ఏప్రిల్ 23, (జనంసాక్షి) :** కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాల 1,2,3,4,5,6 సెమిస్టర్ల విద్యార్థులకు ఈనెల 28వ తేదీ నుండి పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ముందుగా ఈనెల 21 నుంచి పరీక్షలు నిర్వహించ తలపెట్టిన యూనివర్సిటీ అనివార్య కారణాలకు వాయిదా వేసి, ప్రస్తుతం 28వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించిందని తెలిపారు. ఈ విషయాన్ని విద్యార్థిని విద్యార్థులు గమనించాలని సూచించారు. ఈ నెల 27వ తేదీన బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హాల్ టికెట్లు అందజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఆరోజు తప్పకుండా కళాశాలకు వచ్చి హాల్ టికెట్లు తీసుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ పరీక్షల కోఆర్డినేటర్ రఫిక్ మహమ్మద్ పిలుపునిచ్చారు. విద్యార్థులు బాగా చదువుకొని, పరీక్షలు బాగా రాయాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## ఓసిలో స్క్రాప్ చోరీకి దొంగల ప్రయత్నం



**నస్పూర్, ఏప్రిల్ 23, (జనంసాక్షి):** శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్‌లో స్క్రాప్ చోరీకి ప్రయత్నించిన దొంగల ప్రయత్నం విఫలమైంది. మంగళవారం సాయంత్రం ఏడు గంటల సమయంలో ఓపెన్ కాస్ట్ లోని ప్రైవేట్ వాటర్ ట్యాంకర్ వాహనంలో దొంగలు ఇనుప సామాగ్రిని తీసుకువచ్చి ఓపెన్ కాస్ట్ ముఖ ద్వారం ముందు ఆటోలో నింపుతుండగా,బొలెరో వాహనంలో రౌండింగ్ నిర్వహిస్తున్న ఎంటిఎఫ్ సెక్యూరిటీ సిబ్బంది గమనించారు.ఎలాగైనా చోరీకి పాల్పడుతున్న దొంగలను పట్టుకోవాలని ఓసి రైల్వే ట్రాక్ వెనక నుండి నడుచుకుంటూ వెళ్ళగా గమనించిన దొంగలు ఇనుప సామాగ్రిని,ఆటోను అక్కడే వదిలి పరారయ్యారు.పట్టుకున్న ఇనుప సామాగ్రిని,ఆటోను ఎస్ అండ్ పిసి కార్యాలయానికి తరలించారు.

## ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ యంత్ర పూజ



**స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** మండలంలోని తాటికొండ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో త్వరలో జరుగు విగ్రహ ప్రతిష్టాపన కోసం బుధవారం రోజున శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి యంత్ర పూజ సీతారామ ఆలయ ప్రధాన అర్చకుడు జీడికంటి వరుణాచార్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు మారపాక కిషన్, రాజయ్య, అనంతపురం యాదయ్య, వైఎస్ ఏలియా, సోమయ్య, ఆలయ కమిటీ సభ్యులు మారపాక ప్రభాకర్( తండ్రి బుగులయ్య),మారపాక శ్రీనివాస్, మారపాక రాములు, యాదయ్య, నాగరాజు, ఈశ్వర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టుకు గైర్హాజరు అవుతున్న వ్యక్తి అరెస్టు

**బెల్లంపల్లి, ఏప్రిల్ 23, (జనంసాక్షి) :** బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ నగర్ చెందిన ఇడిగినాలా సుధాకర్ అనే వ్యక్తి కోర్టుకు గైర్హాజరు అవుతున్నందున అరెస్టు చేసి బెల్లంపల్లి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్టు తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. సుధాకర్‌పై విధి నిర్వహణలో ఉన్న పోలీసు అధికారును అడ్డుకున్న కేసు నమోదు అయిందని, అట్టి కేసులో సుధాకర్ కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకొని తిరుగుతుండడంతో అతనిని బుధవారం అరెస్టు చేశామన్నారు. అరెస్టు చేసిన సుధాకర్‌ను బెల్లం పల్లి జడ్జి ముందు హాజరు పరిచి అనంతరం ఆసిఫా బాద్ సబ్ జైలుకు తరలించామన్నారు.



# వీధి కుక్కల దాడిలో చిన్నారికి గాయాలు



**చిట్యాల, ఏప్రిల్ 23(జనంసాక్షి) :** వీధి కుక్కల దాడిలో చిన్నారికి తీవ్ర గాయాలై సంఘటన మండలంలోని జడల్ పేట గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రత్న రమేష్ కూతురు నైనిషా ఉదయం ఇంటి వద్ద ఆడుకుంటుంది. ఈ క్రమంలో గ్రామంలోని మూడు వీధి కుక్కలు చిన్నారిని వెంటాడి, తీవ్ర గాయాల పాలు చేశాయి .వెంటనే కుటుంబ సభ్యులు మండల కేంద్రంలోని సివిల్ హాస్పిటల్కు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. ప్రస్తుతం చికిత్స నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

# ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం



**చిట్యాల, ఏప్రిల్ 23 (జనంసాక్షి) :**మండల కేంద్రంలో బుధవారం బిజెపి అనుబంధ బీజేవైఎం మండల అధ్యక్షులు మైదం శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు . అనంతరం అయన మాట్లాడుతూ దక్షిణ కాశ్మీర్లోని పహల్గామ్లో ముస్లింలు లేరని తనిఖీ చేసిన తర్వాత ఇస్లామిక్ ఉగ్రవాదులు పర్యాటకుల ఐడి కార్డులు చూసి హిందువులని నిర్ధారించుకున్న తర్వాత వాళ్లను కాల్చి చంపేశారు.అలాగే పశ్చిమబెంగాల్లో కొన్ని రోజులుగా హిందువుల మీద దాడులు జరుగుతున్నాయి. జమ్మూ కాశ్మీర్లో పర్యాటకులపై దాడులు జరిగాయి. కానీ సెక్యులరిజం ముసుగులో కొన్ని రాజకీయ పార్టీలు హిందువులను జెండాలు మోసే బానిసలుగానే చూస్తున్నాయని, ఇప్పటికైనా కూడా హిందువులు మేల్కొని సంఘటితమై ఈ దేశాన్ని ధర్మాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు పైన ఉన్నదని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రతి ఒక్క హిందువు సంఘటితమై ఉగ్రవాదులు గాని దేశములో ఉన్నటువంటి సెక్యూరిజం ముసుగులో ఉన్నటువంటి రాజకీయ పార్టీలను బొంద పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ,ఓటు బ్యాంకు రాజకీయం కోసం మన జీవితాలను భవిష్యత్తును నాశనం చేస్తున్నారని, ఇప్పటికైనా అది గ్రహించి ప్రతి ఒక్క హిందువు గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెరుమండ్ల రాజు,అజయ్,రవీందర్, రాజేష్,సదానందం, సురేష్,ప్రవీణ్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభల ఏర్పాట్లపై కేటీఆర్‌కు వివరించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 23 (జనంసాక్షి):** బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఏర్పాట్లను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకత్వంతో కలిసి సభ ఏర్పాట్ల పై నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి వివరించారు. బుధవారం ఎల్కతుర్తి సభా ప్రాంగణంలో ఏర్పాటు చేయాల్సిన వివరాల గురించి కే టీ ఆర్ కు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వివరించారు. ఈనెల 27న వరంగల్ జిల్లా ఎలుకతుర్తిలో జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ స్థలానికి విచ్చేసిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కి స్వాగతం పలికి అనంతరం సభ స్థలాన్ని పరిశీలించిన కేటీఆర్ కి మ్యాప్ ద్వారా సభ ఏర్పాట్లను వివరించారు .బిఆర్ఎస్ పార్టీ తెలంగాణతొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రజితోత్సవ సబకు విచ్చేయుచున్న లక్షలాది మంది ప్రజలకు పార్టీ శ్రేణులకు కావలసిన అన్ని రకాల ఏర్పాట్లను సిద్ధం చేయడం జరిగింది, వాహనాల పార్కింగ్ తాగునీటి వసతి మజ్జిగ ప్యాకెట్లు సభను వీక్షించడానికి కావలసిన ఎల్ఈడి స్క్రీన్స్ ,విద్యుత్ లైట్లు అన్ని రకాల సౌకర్యాలతో సర్వం సిద్ధం చేస్తున్న మని తెలిపారు, అనంతరం కేటీఆర్ సూచనలు సలహాల మేరకు మిగతా ఏర్పాట్లను కూడా సిద్ధం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పల్ల రాజేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ మాజీ మ్మెల్యేలు గండ్ర వెంకట రమణారెడ్డి సత్యవతి, నమ్మకు నేను నరేందర్ ఎమ్మెల్సీ రవీందర్ రావు, నాయకులు వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలి

◆ లింగాపురం జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహమ్మద్ అబ్బాస్ సలీం



**చెన్నారావుపేట, ఏప్రిల్ 23(జనంసాక్షి):** పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేలా కృషి చేస్తున్న ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని లింగాపురం జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ అబ్బాస్ సలీం అన్నారు. బుధవారం మండల పరిధిలోని లింగాపురం గ్రామంలో ఎడ్యుకేషనల్ స్టూడెంట్ ప్రోగ్రెస్ కార్డులను విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రైవేటు పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు ఉన్నత విద్యార్హతలు కలిగి ఉండి పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తారని తెలిపారు. పాఠశాలలో డిజిటల్ తరగతి బోధన, ఏఐ తరగతులు ఎన్నో వినూత్న రీతిలో బోధనను పిల్లలకు అందించడం జరుగుతుందని తెలిపారు. తమ పాఠశాలకు పిల్లలను పంపిస్తే వారికి మంచి నాణ్యమైన విద్యను అందించి ప్రయోజకులను చేసే బాధ్యత తమదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇంద్ర కర్ణాకర్ రెడ్డి, ఆర్. సురేష్, టి. రమణయ్య, ఎం. జయ శ్రీ, పరమేశ్వర్, ఎస్. పద్మ, బి. వీరస్వామి, పిఎస్ హెచ్ఎం. సూరారపు భాస్కర్, సిబ్బంది ఓరుగంటి రమేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతిపై నేడు అవగాహన సదస్సు

◆ తహసిల్దార్ ప్రకాష్ రావు

**బచ్చన్నపేట ఏప్రిల్ 23 (జనంసాక్షి):** బచ్చన్నపేట మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో నేడు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన భూభారతిపై అవగాహన సదస్సు కార్యక్రమం జరుగుతుందని ఈ విషయాన్ని మండలంలోని అన్ని గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని బచ్చన్నపేట మండల తహసిల్దార్ ప్రకాష్ రావు అన్నారు. ఇట్టి సదస్సుకు జిల్లా ఉన్నతాధికారులు ముఖ్య అతిథులుగా విచ్చేసి నూతన చట్టంపై అవగాహన కల్పిస్తారని ఇట్టి అవగాహన సదస్సుకు మండల రైతులు, వ్యవసాయ కార్మికులు, రాజకీయ నాయకులు, వ్యవసాయాబిమానులు, పెద్ద సంఖ్యలో హాజరై ఇట్టి సదస్సును విజయవంతం చేయాలన్నారు.

# పోప్ ఫ్రాన్సిస్ మరణం క్రిస్టియన్లకు తీరని లోటు

◆ పునీత రాయప్ప చర్చి ఫాదర్ తుమ్మ యాగారెడ్డి



**చెన్నారావుపేట, ఏప్రిల్ 23 (జనంసాక్షి):** రోమన్ దేశానికి చెందిన పోప్ ఫ్రాన్సిస్ మరణం క్రిస్టియన్ సోదరులకు తీరని లోటని తిమ్మరాయిని పహాడ్ పునీత రాయప్ప చర్చి ఫాదర్ తుమ్మ యాగారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తిమ్మరాయిని పహాడ్ పునీత రాయప్ప చర్చిలో ఆయన ఆత్మకు విశ్రాంతి చేకూర్చాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ నాగోతు బాలజోజి, సిస్టర్ ఆరోగ్య శౌరీలు, అన్న మేరీ, రోజ్ లీన, సుజాత, గుడి పెద్దలు కొండవీటి ప్రదీప్ కుమార్, మల్లవరపు ఇన్నయ్య, గ్రామస్తులు రెడ్డి మాస్ ఫ్రాన్సిస్, నాగోతు సలోమోను, పుదోట అర్లయ, రెడ్డి మాస్ కిషోర్, మద్దినేని జాన్ క్రిస్టఫర్, కన్నెధార రాజీవ్, నాగోతు రాజు, పాల్గొన్నారు.

# హిందువులపై ఉగ్రవాదుల దాడి అమానుషం



**నల్లబెల్లి, ఏప్రిల్ 23 (జనంసాక్షి):** జమ్ము కాశ్మీర్‌లో హిందువులపై ఉగ్రవాదులు చేసిన దాడి అమానుషమని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వినయ్ గౌడ్ మాట్లాడుతూ పాకిస్తాన్ పెంచి పోషిస్తున్న ఉగ్రవాద సంస్థలు భారతదేశంలో హిందువులపై దాడికి పాల్పడుతూ మారణకాండ సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో కొన్ని రాజకీయ పార్టీలు, మత సంస్థలు ఉగ్రవాద సంస్థలకు అండగా నిలుస్తూ ఆశ్రయం కల్పిస్తున్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా ఉగ్రవాదులకు సహాయం అందించడం, ఆశ్రయం కల్పించడం లాంటివి మానుకోవాలని అన్నారు. లేదంటే భవిష్యత్తులో వారికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తగిన గుణపాఠం చెబుతాడని హెచ్చరించారు. పాకిస్తాన్ తన బుద్ధి మార్చుకోకపోతే బిజెపి పార్టీ సరైన సమాధానం చెబుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ బోద్దిరెడ్డి ప్రతాపరెడ్డి, మండల నాయకులు వల్లే పర్వతాలు, గుగులోత్ తిరుపతి, నాగపురి సాగర్ పాల్గొన్నారు.

# టీడీపీ సభ్యత్వ కార్డుల పంపిణీ

**బెల్లంపల్లి, ఏప్రిల్ 23, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ అనుబంధ టీఎన్టీయూసీ కార్మిక సంఘం కార్యాలయంలో తెలంగాణ టిడిపి అధ్యక్షులు బక్కని నర్సింలు, పెద్దపల్లి పార్లమెంట్ పరిశీలకుడు వేజెండ్ల కిషోర్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి మణి రామ్ సింగ్ టీడీపీ సభ్యత్వ కార్డులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఏర్పాటు చేసిన పార్టీ అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. సింగరేణిలో పరుగు పందెం ద్వారా 35 వేల నుంచి 40 వేల వరకు ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత టీడీపీదే అన్నారు. మహిళలకు 33% రిజర్వేషన్, డ్వాక్రా గ్రూపు ద్వారా మహిళలకు రుణాల మంజూరు, వృద్ధులకు వితంతువులకు పెన్షన్ల మంజూరు చేసిన పార్టీ టీడీపీ అన్నారు. పేద ప్రజలకు, అణగారిన వర్గాలకు చేయూతనిచ్చిన పార్టీపై అభిమానంతో, అంకితభావంతో క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారని, నియోజకవర్గంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సహకరించిన ఏడు మండలాలకు చెందిన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజులలో పార్టీ పూర్వవైభవం సంతరించుకుంటుందని, దీనికోసం నాయకులు కార్యకర్తలు కష్టపడి పని చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు



గద్దల నారాయణ, బొల్లు మల్లయ్య, రమేష్, ఎస్కె అజ్గర్ పాషా, యండి యాసీన్, గైన తిరుపతి, మాదాసి గోపాల్, బొల్లు సత్యనారాయణ, దాగం పోశం, రాజయ్య, లతీఫ్, రాజయ్య, పుల్లూరి పోచం, కొత్తూరు నారాయణ, ఎస్ఎస్ పాండే, గంగాధర్ గౌడ్, సదానందం, వెంకటేశ్వర గౌడ్ పాల్గొన్నారు.

## బాల్య దశ నుండే విద్యార్థులు
# ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

◆ ఖానాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రావణి



**ఖానాపూర్ రూరల్ 23 ఏప్రిల్ (జనంసాక్షి):** బాల్య దశ నుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి అని ఖానాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రావణి అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు మానవత్వ విలువలు పెంచుకోవాలని, అందుకు తల్లిదండ్రులు, టీచర్లు కృషిచేయాలని అన్నారు. ఖానాపూర్ మండలం మస్కాపూర్ హైస్కూల్ లో బుధవారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ బాల్య దశనుండే పిల్లలు ఒక ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో కృషి చేస్తే భవిష్యత్తులో సమాజం లో ఉన్నత స్థానాల్లో నిలుస్తారని వెల్లడించారు. ఒక ప్రభుత్వ పాఠశాలలో పిల్లల, పాఠశాల భద్రతకోసం 15 సి.సి. కెమెరాలు ఏర్పాటు చేసి విద్యను అందిస్తున్న ప్రధానోపాధ్యాయులు, టీచర్లను అభినందిస్తున్నానని ప్రశంసించారు. ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు మాట్లాడుతూ సెలవుల్లో ఇంటివద్ద పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు కనిపెట్టి ఉండాలని, సాధ్యమైనంతవరకు సెల్ ఫోన్లకు పిల్లలను దూరంగా ఉంచాలని కోరారు. అంతకు ముందు 6 నుండి 9 తరగతుల 11 సెక్షన్లలో మార్కులు ఎక్కువ సాధించిన 11 మంది విద్యార్థుల తల్లిదండ్రులకు ఎస్.ఐ. శ్రావణి శాలువ కప్పి సన్మానించారు. పాఠశాల పూర్వ విద్యార్థి గొర్ల సాయిప్రసాద్ వారం క్రితం యాక్సిడెంట్ గురై ఆసుపత్రి చికిత్స పొందుతున్నందున ఆయన ఖర్చుల కోసం విద్యార్థులు జమచేసిన 11వేల రూపాయలను విద్యార్థుల తరపున ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. తర్వాత సి.సి. కెమెరాల పనితీరును 4 గురు కమిటీ టీచర్లకు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో కుర్ర శేఖర్, వెన్నం అంజయ్య, జాడి శ్రీనివాస్, తొంటి శంకర్, షేక్ ఇమ్రాన్, దీప్తి, సయ్యద్ ఫరాజ్ అహ్మద్, కిషన్ ప్రసాద్, విజయ్, షఫీ, రవి, చందన, లక్ష్మణ్ రావు, స్వప్న, గంగాధర్, రమేష్, సృజన, ఝాన్సీరాణి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో అవకతవకలు



**బెల్లంపల్లి, ఏప్రిల్ 23, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో అవకతవకలు చోటుచేసుకున్నాయని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంబాలా మహేందర్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం బెల్లంపల్లి పట్టణ జాబితా గందరగోళంగా ఉందని అన్నారు. అసలైన లబ్ధిదారులను గుర్తించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేశారని, అర్బన్ ఏరియాకు ఎంత కేటాయిస్తారని ప్రశ్నించారు. వేలల్లో అర్హులు ఉండగా కేవలం 3500 ఇండ్లు ఎంతమందికి ఇస్తారో చెప్పాలన్నారు. గుడిసెల్లో ఉంటున్న పేదలకు ఇందిరమ్మ ఇంటి సౌభాగ్యం దక్కడం లేదన్నారు. గత ప్రభుత్వంలో చక్రం తిప్పిన నాయకులు ప్రభుత్వం మారగానే జంపు జిలానిలుగా కాంగ్రెస్ లో చేరిన చోటామోటా నాయకులు ఎమ్మెల్యే లిస్టులు ఫైనలు చేయాల్సిన బాధ్యత మాకు అప్పజెప్పారని చెప్పుకుంటున్నారన్నారు. పెద్ద పెద్ద ఇండ్లు, బిల్డింగులు, దారిద్ర రేఖకు ఎగువనున్నవారికి జాబితాలో పెద్ద ఎత్తున చోటు దక్కిందని బహిరంగంగానే చర్చ జరుగుతున్నదన్నారు. కాంగ్రెస్ జెండా మోసిన వారికి, బెల్లంపల్లి ఎమ్మెల్యేను గెలిపించటనికి అహోరాత్రులు శ్రమించిన కార్యకర్తలకు నిరాశే మిగులుతున్నదన్నారు. నిజాయితీగా పని చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభుత్వ పథకాల్లో జరుగుతున్న అవకతవకలపై ఆందోళన చెందుతున్నారన్నారు. దళారులు, పీఏలపై ఆధారపడి ఎమ్మెల్యే నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అట్టడుగు స్థాయి వరకు అర్హులైన వారికి చేరేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలతో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

# రామాలయ నిర్మాణానికి భూమి పూజ



**బెల్లంపల్లి, ఏప్రిల్ 23, (జనంసాక్షి) :** బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండలం కాసిపేట గ్రామంలో బుధవారం నూతన రామాలయం నిర్మాణానికి భూమి పూజ చేశారు. గ్రామస్తుల, దాతల సహకారంతో ఆలయ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నామని, ఆలయ నిర్మాణానికి దాతలు తోచిన విధంగా సహకరించాలని కోరారు. గ్రామంలో ఆలయ నిర్మాణం చేసుకోవడం ఆనందంగా ఉందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో అర్చకుడు ధీరజ్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 27న ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలి

◆ బిఆర్ఎస్ మండల బాధ్యులు బాల్నె వెంకన్న.



**చెన్నారావుపేట, ఏప్రిల్ 23(జనంసాక్షి):** ఈనెల 27న ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలని బిఆర్ఎస్ మండల బాధ్యులు, సీనియర్ నాయకులు బాల్నె వెంకన్న అన్నారు. బుధవారం నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని ఉప్పరపల్లి, జీడిగడ్డ తండా, చెన్నారావుపేట గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో సన్నాహాక సమావేశాలను నిర్వహించారు. అనంతరం బిఆర్ఎస్ రజతోత్సవ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు గ్రామాలలో నుండి జనం పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్క అశోక్, మాజీ సర్పంచ్ అనుముల కుమారస్వామి,చెన్నారావుపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ చింతకింది వంశీ, గ్రామ మాజీ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి, కుండె మల్లయ్య, హంస విజయరామరాజు, మాజీ ఎంపిటిసి చెరుకుపల్లి విజేందర్ రెడ్డి, నాయకులు అందె వెంకటరాములు, కందకట్ల సాంబయ్య, కుసుమ నరేందర్, సాధు నర్సింగరావు, మూడు రమేష్, నమిండ్ల సురేష్, బోడ మురళి నాయక్, రాసమల్ల సతీష్, సురేందర్,బిఆర్ఎస్ గ్రామ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## రజతోత్సవాన్ని విజయవంతం చేయాలి

◆ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



**మల్హార్, ఏప్రిల్ 22(జనంసాక్షి) :** మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదుకర్ ఆదేశాల మేరకు మలహర్ మండల బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో గోడ పత్రిక ఆవిష్కరణ చేశారు. మలహార్ రావు మండలంలోని వల్లెంకుంట,ఏడ్లపల్లి, మల్లారం, చిన్నతుండ్ల గ్రామాలలో గోడ పత్రిక ఆవిష్కరణ చేశారు. ఈ నెల 27న ఛలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ చేసి, పలు చోట్ల అంటించడం జరిగింది. అనంతరం బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఊరు, వాడ కదలివచ్చి, భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మలహర్ మండల మాజీ జెడ్పీటీసీ గోనె శ్రీనివాస్ రావు, మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, బీఆర్ఎస్ మండల నాయకులు తాజోద్దిన్, యాదగిరి రావు, మండల సోషల్ మీడియా ఇంచార్జి అక్కినవేని సుమన్,బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటకులపై ఉగ్రదాడి పిరికిపంద చర్య

◆ నియోజకవర్గ ఇంచార్జ్ జాన్సన్ నాయక్



**ఖానాపూర్, ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిని పిరికిపంద చర్య అని బీఆర్ఎస్ పార్టీ నియో జకవర్గ ఇన్చార్జి భూక్యా జాన్సన్ నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రాణం విలువ తెలియని కిరాతక హంతకుల దుష్ట చర్యలను సమస్త సమాజం ఖండించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఉగ్రదాడిలో మరణించిన వారికి తన ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబాలకు సానుభూ తిని తెలియజేశారు. క్షతగాత్రులకి ఉన్నత స్థాయి వైద్యం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య



**లక్షెట్టిపేట, ఏప్రిల్ 23 (జనంసాక్షి) :**పట్టణంలోని గోదావరిరోడ్డుకు చెందిన పందిరి అశ్విత అనే 17సంవత్సరాల ఇంటర్ విద్యార్థిని ఉరి వేసుకొని మృతి చెందింది. మృతురాలు పట్టణంలోని వాగేశ్వర జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. నిన్న విడుదల చేసిన పరీక్ష ఫలితాల్లో మృతురాలు ఇంగ్లీషు ప్రాక్టికల్స్ లో ఫెయిల్ అయినందున మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తండ్రి పందిరి భూమయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు లక్షెట్టిపేట ఎస్ఐ సురేష్ తెలిపారు.

## వేలం పాటలో 34 వాహనాలు
# అమ్ముడు పోయాయి



నర్సంపేట. ఏప్రిల్ 23 (జనం సాక్షి) నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ నేరాలలో పట్టుబడిన వాహనాలకు వరంగల్ రూరల్ జిల్లా ప్రొహిబిషన్ అధికారి అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ మురళీధర్ సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించడం జరిగిందని ఎక్స్చేంజి సీఐ నరేష్ రెడ్డి. ఒక ప్రకటనలో తెలిపారు ఆయన మాట్లాడుతూ వేలంపాటలో అధిక సంఖ్యలో పాల్గొన్న 34 వాహనాలను అమ్ముడుపోయినట్టు ఆయన తెలిపారు ఈ వాహనాల విక్రయం ద్వారా 3,12,000 రూపాయలు, దీనిపై జిఎస్టి 50,460 రూపాయలు మొత్తం 3,62,460 =00 రూపాయలు ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చినట్టు తెలిపారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసువాలి

◆ పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య



**మల్హార్, ఏప్రిల్ 23(జనంసాక్షి) :** రైతులు పండించిన పంటకు ప్రభుత్వం మద్దతు ధర కొనుగోలు కేంద్రాల ద్వారా కల్పిస్తుందని పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రమైన తాడిచర్ల, పెద్దతూండ్ల, అడ్వాలపల్లి, దుబ్బపేట గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్యాడి క్లీనర్స్ లేదా తూర్పాల చేసిన తర్వాత తేమ శాతం 17 మించకుండా వచ్చిన తర్వాత కొనుగోలు చేయడం జరుగుతుందని సూచించారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్కా సూర్య ప్రకాష్ రావు, ఫాక్స్ డైరెక్టర్లు వొన్న తిరుపతి రావు, కో ఆప్షన్ మెంబర్ మెరుగు రాజయ్య, తాజా మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు, తాజా మాజీ సర్పంచ్ రాజు నాయక్, నాయకులు బానోత్ కిషన్ నాయక్, కేసారపు చంద్రయ్య, కాటారం యూత్ డివిజన్ కార్యదర్శి మండల రాహుల్, బండారి నర్సింగరావు, పుప్పాల రాజు, అడ్వాల శ్రీనివాస్, మహేష్, వ్యవసాయ అధికారులు, రైతులు, హమాలీలు, పిఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిమ్ కోచ్‌లకు ఓనర్స్‌కు మాదకద్రవ్యాలపై అవగాహన

**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 23 (జనంసాక్షి):** నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య ఆదేశాల మేరకు, నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్, వరంగల్ నందు హన్మకొండ వరంగల్ పట్టణ పరిధిలోని జిమ్ ఓనర్స్, కోచ్‌లకు మాదకద్రవ్యాలు, సింథటిక్ ఇంజెక్షన్స్, స్టెరాయిడ్స్‌కు సంబంధించి అవగాహనా సదస్సు నిర్వహించారు.బుధవారం నార్కోటిక్స విభాగం ఎస్పి రూపేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో జిమ్ ఓనర్స్, కోచ్‌లకు స్టెరాయిడ్స్ ఉపయోగిస్తే చట్టరీత్య చర్య తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ సదస్సులో జిమ్‌ల రికార్డుల నిర్వహణ, గంజాయి, ఇతర మాదకద్రవ్యాల కొనుగోలు, అమ్మకం, రవాణా, వాడకంపై, స్టెరాయిడ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై వివరించబడింది. కస్టమర్ల ఫోన్ నంబర్లు, ఆధార్ కార్డుల సేకరణ, జిమ్‌లలో సీసీ కెమెరాల పర్యవేక్షణ గురించి సూచనలు ఇవ్వబడ్డాయి. రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణా, వినియోగాన్ని పూర్తిగా నిరోధించేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్నదని, ఇందులో భాగంగానే నార్కోటిక్స్ బ్యూరో ఏర్పాటు చేయబడిందని తెలిపారు. ఈ సందర్భంగా "మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు నార్కోటిక్స్ బ్యూరో కఠిన చర్యలు తీసుకుంటున్నది. దీనిని నిరోధించడం ప్రతీ పౌరుడి బాధ్యత. మన రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల ముప్పు నుండి రక్షించేందుకు ప్రతి ఒక్కరు కలసి పనిచేయాలి" అనే పిలుపునిచ్చారు. ఎవరైనా గంజాయి డ్రగ్స్‌కి సంబంధించిన అమ్మకాలు, కొనుగోలు, త్రాగే వారి వివరాలు తెలిసినచో, టోల్‌ఫ్రీ నంబర్: 1908, TGANB కంట్రోల్ రూమ్ నంబర్: 8712671111 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయి అని తెల్పినారు. ఈ సమావేశంలో నార్కోటిక్ విభాగం డీఎస్పీ కె. సైదులు, ఇన్స్పెక్టర్ బి. రవిందర్, మట్టేవాడ ఇన్స్పెక్టర్ గోపి, నార్కోటిక్ ఎస్సై రాజు సిబ్బంది పాల్గొన్నారు.




# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి చట్టం

- భూ భారతితో పొరపాట్ల సవరణకు అవకాశం
- అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్





**ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 23(జనంసాక్షి) :** రైతుల భూములకు సంబంధించి పాస్ పుస్తకాల్లో పొరపాట్ల సవరణకు భూభారతి చట్టంలో అవకాశం ఉందని, దీర్ఘకాలిక భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి ఎంతగానో దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. బుదవారం వాజేడు మండలం కేంద్రం లోని రైతు వైదికలో భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావానికి తావు లేకుండా జవాబుదారితనాన్ని పెంచేందుకు భూ భారతి నూతన చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కలెక్టర్ తెలిపారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు, సాదా బైనామా వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు.ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి రూపొందించారని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరగకుండా గ్రామాల్లోకి ప్రజలు దగ్గరకు అధికారులు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు. జిల్లాలో ఉన్న అసైన్మెంట్, సాదా బైనమాలు, పాసు పుస్తకాలలోని సమస్యలను పరిష్కరించేందుకు కొత్త ఆర్ఓఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఆధార్ తరహాలో భవిష్యత్తులో భూములకు సంబంధించి సర్వే చేసి, హద్దులు, కొలతలు, భూముల వివరాలు ఒకే పుస్తకంలో ఉండేలా 'భూధార్'ను రూపొందించనున్నట్లు తెలిపారు. సాదా బైనామాల పరిష్కారం వేగవంతం అవడంతో పాటు, వారసత్వ మ్యూటేషన్, హక్కుల సంక్రమణను గడువులో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూభారతి ద్వారా భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో దరఖాస్తు చేసుకుంటే న్యాయం జరగలేదని భావిస్తే ఆర్డీవోకు, అక్కడ కూడా సంతృప్తి చెందకపోతే కలెక్టర్‌కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని, భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్‌కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. భూ భారతి ద్వారా భూమికి సంబంధించిన సమస్యలు జిల్లా స్థాయిలోనే సత్వరం పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సర్దార్ సింగ్, తహసిల్దార్ ఇతర శాఖల అధికారులు, రైతులు ప్రజలు, పాల్గొన్నారు.

# ప్రపంచ పుస్తకాల దినోత్సవ కార్యక్రమం






**వరంగల్ ఎంజీఎం, ఏప్రిల్ 23(జనంసాక్షి):** ఆంగ్ల భాష దినోత్సవం,టీ దినోత్సవం సందర్భంగా కార్యక్రమం వరంగల్ రామన్నపేటలోని డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ పుస్తకాల దినోత్సవం పురస్కరించుకొని ఎల్లంబరులో గల జిల్లా గ్రంథాలయంలో పుస్తక దినోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ఏ. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, పుస్తక పఠనం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, "పుస్తక పఠనం వల్ల మనసు, మెదడు ఉత్తేజాన్ని, ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. ఇది మనకు, మన పిల్లలకు, మన చుట్టూ ఉన్నవారికి మరియు ఎంతో మంది ప్రజలకు విజ్ఞానాన్ని అందించగలుగుతుంది. దీనివల్ల సమాజానికి మనం ఎంతో ఉపయోగపడిన వారమవుతాం" అని అన్నారు.అదే విధంగా, ఆంగ్ల భాష దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మాతృభాషను నేర్చుకుందాం, అలాగే ఆంగ్ల భాషపై పట్టు సాధిద్దాం. మాతృభాషను మరవకూడదు. మన ఇంట్లో తెలుగు భాష ప్రాముఖ్యతను మన పిల్లలకు నేర్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది" అని వివరించారు.అలాగే, టీ దినోత్సవం పురస్కరించుకొని టీ యొక్క విశిష్టతను తెలియజేస్తూ, "పొద్దున లేవగానే చాలామంది టీ తాగడం అలవాటు చేసుకున్నారు. టీ తాగడం వల్ల శారీరక విశ్రాంతితో పాటు మెదడు ప్రక్రియను ఉత్తేజపరిచే శక్తి ఉంది" అని డాక్టర్ రాజేంద్రప్రసాద్ వివరించారు.ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ఏ. రాజేంద్రప్రసాద్ తో పాటు గ్రేడ్ వన్ లైబ్రరీ ఎన్. శ్రీలత, ఆఫీస్ ఇంచార్జ్ చినబాబు, స్టాఫ్ సభ్యులు లక్ష్మి, రజిత మరియు ఇతరులు పాల్గొన్నారు.

# తొగర్రాయిలో కనకదుర్గమ్మ విగ్రహా ప్రతిష్టాపన ఉత్సవాలు

- వేడుకల్లో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి



**వరంగల్ ప్రతినిధి,(జనంసాక్షి) :** కనకదుర్గమ్మ ఆలయం నూతనంగా నిర్మించి కనకదుర్గ అమ్మ వారి విగ్రహంను మండలంలోని తొగర్రాయి గ్రామంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రతిష్టాపన ఉత్సవాలు నిర్వహించారు. బుధవారం నిర్వహించిన కనకదుర్గమ్మ ఉత్సవాలకు నర్సం పేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డీ , దుగ్గొండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రెల్లి బాబు, వరంగల్ మహిళా జిల్లా అధ్యక్షులు కర్ణ కంటి పార్వతమ్మ మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు, మండల మహిళా కాంగ్రెస్ నాయకులు, తొగర్రాయి గ్రామ పార్టీ నాయకులు తదు తరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి అమ్మ వారిని దర్శించుకొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ప్రజలందరికీ పాడి పంటలను అందించి ఎల్లప్పుడూ రక్షించుకుంటూ ప్రజలందరి మీద అమ్మవారి కటాక్షం ఉండాలని అమ్మవారిని కోరారు. గుడి ఆవరణంలో సిడిఎఫ్ నిధుల కింద నర్సంపేట, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో బోరు చేతి పంపు వేయించారు.. చేతిపంపును ప్రజల సౌకర్యా ర్థం భక్తులందరికీ అందుబాటులో ఉండే విధంగా ఈ వేసవికాలంలో ఉప యోగపడేలా చేతి పంపను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మహిళల్లో చైతన్య నింపిన పోరుయాత్ర

- ఏపీఎమ్ దేవానందం



**భీమదేవరపల్లి,ఏప్రిల్ 23(జనంసాక్షి) :** డ్రగ్స్ పోరు యాత్రలో భాగంగా మూడో రోజు మల్లారం, రుసూల్ పల్లి,ధర్మారం,చంటయ్య పల్లి మరియు కొత్తకొండ గ్రామాలలో పెద్ద ఎత్తున మహిళల చైతన్య ర్యాలీలు నిర్వహించారు. ఈ యాత్రలో ఏటీఎం దేవానందం మాట్లాడుతూ ఇంటి మనుగడకు మహిళల పాత్ర ఎంత ముఖ్యమో గ్రామాల సమగ్ర అభివృద్ధికి పాటుపడవలసినదిగా మహిళా సంఘాలు కృషి చేయవలసిందిగా పిలుపునిచ్చారు.ఇల్లు అభివృద్ధికి గ్రామాభివృద్ధికి మద్యం, బెల్ట్ షాపులు అపశకునాలుగా అడ్డుపడుతుంటే వాటికి తోడు డ్రగ్స్ మహమ్మారి గ్రామాల్లోకి విస్తరించి చదువుకునే విద్యార్థులతో మొదలుకొని ఉద్యోగాలు చేసుకొంటున్న యువత వరకు విస్తరించి బానిసలుగా మార్చి తల్లిదండ్రులకు ఇటు సమాజానికి విధ్వంసకర శక్తులుగా తయారుచేస్తున్నది. కడుపునిండా కనిపెంచిన తల్లిదండ్రులు, పిల్లలకు జ్ఞాన బుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులు నిత్యం వారిని పరిశీలిస్తూ జీవితంలో ఉన్నత పౌరులుగా ఎదిగే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేసినారు. పోలీసులతో పాటు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసి డ్రగ్స్ మహమ్మారి అంతం చేసి ఆరోగ్యవంతమైన జ్ఞాన సమాజాన్ని తీర్చిదిద్దాలని కోరినారు. ఇట్టి కార్యక్రమంలో ఏపీఎం దేవానందం, కవ్వా లక్ష్మారెడ్డి,ద్యాగల సారయ్య,చెప్యాల ప్రకాష్,ఏదులాపురం తిరుపతి, గాండ్ల పద్మ,కోడూరి శ్రీదేవి,జయక్క,ఉప్పుల కుమారస్వామి, రేణుకుంట్ల భిక్షపతి,సీసీ సదానందం,షబానా, హైమవతి,వేముల జగదీష్, ఎర్రకార్తిక్,మాజీ సర్పంచ్ గూడెల్లి రాజిరెడ్డి, పోషంపల్లి రాజిరెడ్డి,గుండ తిరుపతి, ఒద్దుల సంపత్, నాగిళ్ళ చందర్, నాగిళ్ల సారయ్య, పాతపెల్లి సంపత్,చింత రాజు,బొక్క దావీదు,కొంకట మంజుల ,బొక్క పద్మ,పరశురామ్, రమేష్ తదితరలు పాల్గొన్నారు.

# పహల్గాం ఘటన దుర్మార్గపు చర్య



**వరంగల్ ఎంజీఎం, ఏప్రిల్ 23(జనంసాక్షి):** జమ్ము కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడి చాలా బాధాకరమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ తీవ్రంగా ఖండించారు.ఉగ్రవాదులు జరిపిన నరమేధానికి 27 మంది మృతి చెందడమే కాక పదుల సంఖ్యలో పర్యాటకులు గాయపడ్డారని వన్నాల వెంకట రమణ ఆవేదన వ్యక్తం చేశారు.పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు హిందువులను లక్ష్యంగా చేసు కుని సాధారణ పౌరులను పొట్టన పెట్టుకోవడం దుర్మార్గపు చర్య అని వన్నాల వెంకట రమణ దుయ్యబట్టారు.బైసరిన్ వ్యాలిని సందర్శించడా నికి పర్యాటకులను టార్గెట్ చేసుకుని విచక్షణారహితంగా కాల్పులు జరి పిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని వన్నాల వెంకట రమణ కోరా రు.ఉగ్ర దాడిలో మరణించిన కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం అల్లరిమూకలను మట్టుపెట్టడానికి కఠిన చర్యలు తీసుకోవాలని వెంకట రమణ కోరారు.జమ్ము కాశ్మీర్ ప్రశాంత వాతావరణం నెలకొన్న తరుణంలో ఉగ్రవాదులు దాడులకు పాల్పడిన సంఘటన యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది వన్నాల వెంకట రమణ ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రక్తదాన శిబిరం



**నిర్మల్ రూరల్,ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోనీ రక్త నిధి కేంద్రంలో బుధవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది సందీప్ తండ్రి 25వ వర్ధంతి సందర్భంగా పలువురు రక్తదానం చేశారు.ఈ సందర్భంగా మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ గోపాల్ సింగ్, వైద్యులు డాక్టర్ సునీల్ కుమార్ రాథోడ్ సందీప్ కుటుంబ సభ్యులను అభినందించారు.అత్యవసర పరిస్థితులలో రక్తం ఇచ్చినవారు ప్రాణదాతలుగా నిలుస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి నర్సింగ్ సూపర్డెంట్‌లు విజయలక్ష్మి, కమలమ్మ,వనజ,రక్త నిది కేంద్రం సిబ్బంది రాకేష్,సాయి కృష్ణ,రమణ, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పర్యాటకులపై దాడులు చేసిన ఉగ్రవాదులను అంతమొందించాలి



**బెల్లంపల్లి, ఏప్రిల్ 23, (జనంసాక్షి) :** కాశ్మీర్ లోని పర్యాటకులపై దాడులు చేసిన ఉగ్రవాదులను అంతమొందించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంచీడు బానేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉగ్ర దాడికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఉగ్రదాడిలో మరణించిన, గాయపడిన పౌరులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఉగ్రదాడిలో మరణించిన వారికి కోటి రూపాయలు, గాయపడిన పౌరులకు 25 లక్షల నష్టపరిహారాన్ని కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని, కాశ్మీర్లో పర్యటకులను కిరాతకంగా చంపిన జిహాదీ పాక్ ప్రేరేపిత లస్కరే తోయిబా ఉగ్రవాదులను గుర్తించి అంతమొందించాలని, ఉగ్ర దాడికి కారణమైన పాక్ ప్రభుత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా ఒంటరి చేయాలన్నారు. ఆదేశంపై వాణిజ్య, వ్యాపార, పర్యాటక రంగాలపై ఆంక్షలు విధించాలని, ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్లో అలజడి సృష్టించడమే పాక్ ప్రధాన ఉద్దేశమని, ఉగ్రవాదాన్ని కట్టడి చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు. దేశవ్యాప్తంగా ఈ ఘటనను ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు.

## ఎల్ఆర్ఎస్ స్కీం ను సద్వినియోగం చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**నిర్మల్ బ్యూరో, ఏప్రిల్23,(జనంసాక్షి) :** జిల్లాలో మొత్తం ఇప్పటివరకు 6277 మంది ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు క్రమబద్దీకరణకు రుసుము చెల్లించారని జిల్లా స్థానిక సంస్థల అదన కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 44 వేల 602 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు వచ్చాయని, ఇందులో ఆమోదం పొందిన దరఖాస్తుదారులు 6277 మంది రిజిస్ట్రేషన్ రుసుమును చెల్లించి తమ దరఖాస్తులను క్రమబద్ధీకరించుకున్నారని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కువ మొత్తంలో రుసుములు చెల్లించినవారిలో ఐదుగురిని ఎంపికచేసి సంబంధిత అధికారులతో కలిసి రేపు మధ్యాహ్నం 3 గంటలకి కలెక్టరేట్లో సన్మానించ నిర్ణయించామని అదనపు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష

**పాలకుర్తి, ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** పాలకుర్తి మండలం లక్ష్మీ నారాయణపురం గ్రామానికి చెందిన అనంతోజు రాము తండ్రి, ఆనందచారి వయసు 38 అనే అతను పాలకుర్తి ఎస్సై లింగారెడ్డి ఆధ్వర్యంలో విస్నూర్ రోడ్డు హెచ్పి పెట్రోల్ బంకు దగ్గర అతిగా మద్యం సేవించి వాహనాన్ని నడుపుతుండగా, ఎస్సై లింగారెడ్డి ఆధ్వర్యంలో పెట్రోలింగ్ చేయగా అతిగా మద్యం సేవించి వాహనాన్ని నడుపుతుండగా ఇట్టి వ్యక్తిని కోర్టుకు తరలించగా,ఈరోజు జనగామ కోర్టు వారు అనంతొజు రాముకు వేయి రూపాయల జరిమానా ఒకరోజు జైలు శిక్ష విధించడం జరిగింది, ఈ సందర్భంగా ఎస్సై లింగారెడ్డి మాట్లాడుతూ వాహనదారులు తమ యొక్క వాహనాన్ని మద్యం సేవించి నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## గూడూరు తాహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన చంద్ర రాజేశ్వర్ రావు



**మహబూబాబాద్ ప్రతినిధి,(జనంసాక్షి) :** మహబూబాబాద్ జిల్లాలో ఇటీవల తాహసిల్దార్లను బదిలీలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన మహబూ బాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఈ నేపథ్యంలో గూడూరు మండల తాహసిల్దారుగా దంతాలపల్లిలో విధులు నిర్వహిస్తున్న చంద్ర రాజేశ్వర్ రావును గూడూరు తసీల్దార్‌గా నియమించారు గూడూరులో పని చేసిన తాహసిల్దార్ ఎస్ శ్వేత కురవి మండలానికి బదిలీపై వెళ్లారు.

## ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి

- పోషణ పక్షం ముగింపు కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య
- వేడుకలో నృత్యాలతో అలరించిన ప్రీ స్కూల్ చిన్నారులులి
- చిన్నారులకు బారాసాల, అక్షరాభ్యాసం, గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాలులి

**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 23 (జనంసాక్షి):** ఐదేళ్ల లోపు చిన్నారులకు, గర్భిణీలు, బాలింతలు పౌష్టిక ఆహారం తప్పనిసరిగా తీసుకోవాలని, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణా పక్షం కార్యక్రమం జిల్లా సంక్షేమ అధికారి జె. జయంతి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, పిల్లలు ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలంటే జిల్లాలోని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రణాళికబద్ధంగా లబ్ధిదారులకు అందాల్సిన సేవలు సకాలంలో అందించాలని, లోపపోషణ లేని సమాజ నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా అనుబంధ పోషకాహారం, ఆరోగ్యం, పోషకాహార విద్య, ప్రీస్కూల్ విద్య, రోగనిరోధకత, రెఫల్ సేవలు,ఆరోగ్య పరీక్షలు తదితర సేవలు అందుటకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోషణ పక్వాడ 2025 ఉద్దేశాల కనుగుణంగా మొదటి వంద రోజులపై దృష్టి సారించాలని, గర్భిణీ దశ నుండి పుట్టిన బిడ్డకు రెండు సంవత్సరాల వయసు వచ్చే వరకు 1000 రోజులుగా పరిగణించబడుతుందని అన్నారు. ఈ సందర్భంగా జాతీయ బాలిక దినోత్సవం రోజున (జనవరి 24) ఆడ పిల్లలకు జన్మ నిచ్చిన ఐదుగురు చిన్నారులను వారి తల్లి తండ్రులకు తివాచి పరచి ఘనంగా స్వాగతించి కలెక్టర్ ఆధ్వర్యంలో సన్మానించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్న ప్రాసన, గర్భిణీలకు సీమంతం కార్యక్రమాల్ని నిర్వహించారు, ప్రీస్కూల్ పూర్తిచేసుకున్న చిన్నారులకు కాన్వొకేషన్ తదితర కార్యక్రమాలు, సుకన్య సమృద్ధి యోజన పథకం కింద ఆరుగురు లబ్ధిదారులకు పోస్టాఫీసు పాస్ పుస్తకాలను అందచేయడం జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా జిల్లాలోని మూడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధి చిన్నారులు అం



గన్వాడి కేంద్రం, వివిధ రకాల పాటలకు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్డీడీ ఝాన్సి లక్ష్మి బాయి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ఆయుష్ వైద్యులు డాక్టర్ మహేందర్, జిల్లా న్యూట్రిషన్ స్పెషలిస్ట్ డాక్టర్ సరళ, సిడీపీఓ లు విశ్వజ, స్వరూప, స్వాతి, పోషణ అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ టీ సుమలత, జిల్లా మిషన్ శక్తి కో ఆర్డినేటర్ డి కళ్యాణి, సీనియర్ అసిస్టెంట్ వి.వెంకట్రాం, ఎక్స్టెన్షన్ ఆఫీసర్ సింధు రాణి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఇన్చార్జి అధికారి ఎస్.ప్రవీణ్ కుమార్ ఐసీడిఎస్ సూపర్వైజర్లు, టీచర్లు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## భూభారతితో రైతులకు విస్తృత సేవలు

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్ బ్యూరో, ఏప్రిల్ 23(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం-25 అవగాహన సదస్సు సోమవారం ఇనుగుర్తి, నెల్లికుదురు మండల కేంద్రం రైతువేదికలలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వింబ్రహ్మచారి, రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, ఏడి ల్యాండ్ సర్వే ఏ.నరసింహమూర్తి, స్థానిక తాసిల్దార్లు రవీందర్, కె రాజు, నాగరాజు,ఎంపిడిఓలు హరిప్రసాద్, బాలరాజు, యాకయ్య తదితరులు హాజరై, పిపిటి చదివి రైతులకు భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన భూభారతి చట్టం-2025 ద్వారా రైతులకు పారదర్శకంగా సులభతరమైన, న్యాయమైన విస్తృత సేవలు అందుతాయని అన్నారు, ఈ చట్టంలో ఉచిత న్యాయ సేవలు, అందుబాటులో ఉన్నాయని, తమ సమస్యను దరఖాస్తు చేసుకునే సౌకర్యం ఉందని, వివిధ స్థాయిలలో నిర్ణీత సమయాలలో దరఖాసులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుకు న్యాయం చేయడం జరుగుతుంది అని అన్నారు. భూముల సమస్య సులభంగా పరిష్కారం కోసం మార్పులు చేర్పులు (వేకేంద్రీకరణలు) చేయడం జరుగుతుందన్నారు. గత ధరణి పోర్టల్‌లలో రెవెన్యూ అధికారులకు ఏమాత్రం అధికారాలు, అవకాశం లేకుండా ఉండేదని తెలిపారు. నూతన చట్టంలో అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం త్వరలో గ్రామసభలు నిర్వహించి రైతుల నుండి తమ సమస్యల వివరాలను సేకరించడం జరుగుతుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం గ్రామ పరిపాలన అధికారి, మండల సర్వేయర్లను నియమించుకోవడం కోసం సన్నాహాలు చేస్తుందన్నారు. తద్వారా క్షేత్రస్థాయిలో నూతన రికార్డుల నిర్వహణకు సులభతరంగా ఉంటుందని సూచించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీర బ్రహ్మాచారి మాట్లాడుతూ గత ధరణి సమయాలలో రైతులు చిన్న చిన్న భూ విషయాలకు చాలా ఇబ్బందులు పడేవారని అట్టి సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి తెస్తే వారు ఏం చేయలేని పరిస్థితిలో ఉండేవారని గుర్తు చేశారు.



ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్ఓఆర్ చట్టం 2025 ద్వారా రైతులకు సులభతరమైన న్యాయమైన సేవలు అందిస్తామన్నారు. రెవెన్యూ సదస్సుకు హాజరైన కొంతమంది రైతులు అడిగిన ప్రశ్నలకు అదనపు కలెక్టర్, కలెక్టర్ సమాధానాలు ఇచ్చి రానున్న గ్రామసభల ద్వారా తమ సమస్యలను లిఖితపూర్వకంగా ఇవ్వాల్సిందిగా కోరారు. సదస్సుకు హాజరైన రైతులు భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం - 2025 మంచి నిర్ణయం అని రైతులు కొనియాడారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీనివాస్, స్థానిక డిప్యూటీ తాసిల్దారులు, పంచాయతీ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో జిల్లా విద్యార్థుల ప్రతిభ

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాలలో జిల్లా విద్యార్థులు ప్రతిభ చాటారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఇంటర్మీడియట పరీక్షా ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించి మందమర్రి తెలంగాణ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల విద్యార్థులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో ఎం.పి.సి.లో 2. (987), (982), (986), 2. (973),2 (932), కె.శ్రీనిధి (927) మార్కులు సాధించారని తెలిపారు. భవిష్యత్తులో వార్షిక పరీక్షల ఫలితాలలో మంచిర్యాల జిల్లాను రాష్ట్రంలో ముందంజలో ఉంచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి తెలంగాణ ఆదర్శ పాఠశాల %డ% జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సారా తస్నీమ్, సంబంధిత అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి



**లక్షెట్టిపేట, ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** లక్షెట్టిపేట పట్టణంలోని ఉత్కూర్ చౌరస్తా సమీపంలోని నిర్మానుష్య ప్రదేశంలో పేకాట స్థావరంపై పోలీసులు దాడిచేయడం జరిగింది. పేకాట ఆడుతున్న 9మందిని పట్టుకొని వారివద్ద నుండి రూ.3470/-నగదు 5సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు లక్షెట్టిపేట ఎస్సై సురేష్ తెలిపారు.